











# కార్తీక మాసం – ఆధ్యాత్మిక వికాసం

కార్తీక పౌర్ణమి విశేష ప్రాధాన్యత కలది. చంద్రు కృత్తిక నక్షత్ర సమీపంలో ఉండే మాసం కార్తీకం. కృతిక అంటేనే వెలుగులు విరజిమ్మే నక్షత్రం, తేజోవంతమైనది. సంవత్సరంలో పూర్తి చంద్రుడు భూమికి దగ్గరగా వచ్చేరోజు కార్తీక పౌర్ణమి. పురాణాలనను సరించి శివునికి, విష్ణువుకు కూడా ఇష్టమైన మాసం కార్తీకం. అమ్మవారిని విశేషంగా పూజించే పర్వదినం పౌర్ణమి. అంతేకాదు విష్ణువుకు ప్రియమైన భక్తురాలు తులసి కళ్యాణోత్సవం కార్తీక శుద్ధ ఏకాదశి ప్రారంభమై, పౌర్ణమితో ముగుస్తుంది. మరొక విశేషమే మిటంటే చాతుర్మాసదీక్ష ముగింపు ఏకాదశి రోజున జరుగుతుంది. నాలుగు నెలలుగా పాలకడలిపై నిద్రించిన విష్ణుమూర్తి, నిద్ర నుండి మేల్కొనే వర్షాకాలం ప్రయాణాలకు అనుకూలంకాదు కనుక, ఈ నాలుగునెలలు స్వామీజీలు, పీఠాధిపతులు ఒకేచోట ఉండి చాతుర్మాస దీక్ష చేస్తారు. ఆ దీక్ష కూడా ము గింపు జరుగు తుంది. ఇన్ని ప్రత్యే కతలు ఉన్నాయి కనుకనే కార్తీక పౌర్ణ మి విశిష్టమైనది. విశేష ఫలప్రదాయిని అయ్యింది. ముఖ్యంగా కార్తీక పౌర్ణమి ప్రభాత సమయంలో సము ద్రస్నానం ప్రధానం, రెండ వది నక్తంగా ఉపవాసం చెయ్యటం, మూడ వది దీపదానం ఈ మూడు కూడా యావత్ భారతదేశంలోని భక్తులు ఆచరిస్తారు. కొం దరు ప్రతిసం వత్సరం కార్తీకమాసంలో ప్రత్యేక వ్రతాలు ఆచరిస్తారు. వాటినే కార్తీక నోములు అంటారు.

**కార్తీక పౌర్ణమి-సముద్రస్నానం:-** కార్తీక మాసం అంటేనే సూర్యోదయమునకు ముందు స్నానంచేయటం, శివుని అభిషేకించటం, వేకువనే దీపదానం చేయటం మన సంప్ర దాయం. నెలమొత్తం అలా చేయటం కుదరనివారు కనీసం పౌర్ణమి రోజునైనా విశేష స్నానఫలాన్ని పొందవచ్చు. సముద్ర స్నానం ప్రధానం, ప్రవాహ జలం, కోనేరు, బావినీరు ఇదిక్రమం సముద్రతీరంలో చంద్రుడు అస్తమించే తరుణంలో స్నానం చేసి, దీపం వెలి గించి, పూజించి, నీటిలో వదులుతారు. ఇది అత్యంత పుణ్యప్రదం, ముఖ్యంగా పుణ్యస్త్రీలు ఇలా చేయటం వలన వారి సౌభాగ్యంవర్ధిల్లుతుంది. స్త్రీలకు అంతకుమించి భాగ్యం ఏముంటుంది.

**ఉపవాసం - పూజ:-** కార్తీక పౌర్ణమికి నక్తముగా ఉంటారు. అంటే పగలంతా ఉప వాసముచేసి, రాత్రి చంద్రున్ని పూజించి ఆ తరువాత భోజనం చేస్తారు. ఇలా చేసే ఉప వాసాన్ని నక్తము అంటారు. ఆరుబయట తులసి కోట వద్ద, ఒక ఉసిరికొమ్మను కూడా నేలలో పాతి దాని సమక్షంలో బియ్యపుపిండి, పసుపు, కుంకుమలతో పీఠముపై సూర్య, చంద్రులను వేసి అక్కడే పాలు పొంగించి నైవేద్యముగా పాలపాయసము తయారుచేస్తారు. పూజ, నివేదన చేసి ఆరు బయట కుటుంబసభ్యులంతా కలిసి భుజిస్తారు. ఇది అనాధిగా వస్తున్న సంప్రదాయము. దీని నుండి క్రమంగా ఉసిరి వనంలో సామూహిక భోజనాలు, అవే కార్తీక వనసమారాధనలుగా పరివర్తనం చెందాయి. కార్తీకమాసంలో ఉసిరికాయలు తినటం, ఆవుపాలు త్రాగడం మన ఆరోగ్యా నికి ఎంతో ప్రయోజనకరమని ఆయుర్వేద శాస్త్రం కూడా తెలుపుతుంది.

కార్తీకమాసంలో ఆచరించే స్నానాలకు, విశేష ప్రయోజనాలు న్నాయి. శాస్త్రాలు కూడా తెలుపుతున్నాయి. రాత్రంతా చంద్రుని శీతల కిరణాలు ప్రభావంలో నీటిలో విద్యుత్ తరంగాలు ప్రవహించి, ది ఫోటాన్ అనే సూక్ష్మ కాంతికణాలు నిక్షిప్తమవుతాయి. తెల్లవారు ఝామున మనం స్నానంచేయటం వలన మన శరీరంలోకి అవి ఎక్కువగా ప్రవహిస్తాయి. ఆవిధంగా మనశరీరం ఉత్తేజిత మవుతుంది. ఉసిరికాయలలో సి విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఆవుపాలు, ఉ సిరి కాయలు తినటం వలన కాలేయం శుభ్రపడు తుందని, సంవత్సరకాలం వరకూ కాలేయానికి శక్తి లభిస్తుందని ఆయుర్వేద శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. అందువలనే కార్తీకమా సంలో ఒకరోజంతా ఉసిరివనంలో గడిపి, కేవలం ఉసిరికాయలు తినటం, ఆవుపాలు త్రాగటం మాత్రమే చేయాలి అనేది మనకు సత్య సంప్రదాయంగా ఉంది. మన సంప్ర దాయాలు, ఆచారాల వెనుక శాస్త్రీయ దృక్పధా న్ని తెలుసుకోకుండా విమర్శించటం, ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు ఆచరించటం వలన ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువ కలుగుతుంది.





Edited, Printed and Owned by L.Venkateswara Rao, LIC Office Road, D.No. 22-6-47, Kothapet, Tenali. Ph : 226125, Printed at Gayatri Printers, Main Road, Tenali

# సినీ వినోదం

ప్రేక్షకులు ఇప్పుడు సినిమాల్ని ఆస్వాదించే తీరు చాలా మారిపోయింది. హీరోయిజం, యాక్షన్ లాంటి విషయాల్లో సాధారణ విషయాలు బొత్తిగా ఆనడం లేదు. ఏంచేసినా సరే ఇంతకు మించి అనేట్లుగా ఉండాల్సిందే యానిమల్‌లో హీరో ఒక్కడే ఒంటి చేత్తోవందలాది మంది శత్రువుల్ని ఎడాపెడా నరికి పారేస్తాడు. తెరపై నెత్తుటి వరదపారిస్తాడు. కిల్‌లోనూ అంతే హీరో ఒక్కడే అడ్డంవచ్చిన విలనులందర్నీ ఊచకోత కోసేస్తాడు. రైల్లో రుధిర వర్షం కురిపిస్తాడు ఈ స్థాయి హింస ఒక వర్గం ప్రేక్షకులకు అంతగా రుచించక పోవచ్చు కానీ, యాక్షన్ సినీ ప్రియులు మనసారా ఆస్వాదించారు. ఆ చిత్రాలకు వసూళ్ళ వర్షం కురిపించి భారీ విజయాలను తెలుగులో ఈ స్థాయికి ఓవర్ ది బోర్డ్ యాక్షన్ చిత్రాలు అరుదుగానే కనపించేవి కాని, ఇప్పుడీ ట్రెండ్‌ను తెలుగు చిత్ర సీమ కూడా అనుసరించే ప్రయత్నం చేస్తోంది గేదాది అల్లు అర్జున్ నుంచి వచ్చిన పుష్ప 2 బాక్సాఫీస్ ముందు బంపర్ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. అందులో పతాక ఘట్టాల్లో మహాకాళి అవతారంలో బన్నీ విజృంభించిన తీరు, శత్రువుల్ని కత్తితో కందగా చీల్చి చెండాడిన విధానం మాస్ ప్రేక్షకులని విశేషంగా ఆకట్టుకుంది ఆ ఎపిసోడ్ చిత్ర విజయంలో కీలక పాత్ర పోషించింది. అంతకుముందు కథా నాయకుడు ప్రభాస్ సలార్‌తో వెండితెరను ఎరుపెక్కించారు. అందులో కాటేరమ్మ కొడుకులా ప్రభాస్ సృష్టించిన రక్తపాతం చేసిన యాక్షన్ హంగామా యాక్షన్ ప్రియుల్ని మురిపించింది. ఇప్పుడుఈ సనిమాకి కొనసాగింపుగా సలార్2 రావాల్సి ఉంది మరి దాంట్లో ప్రభాస్‌తో ప్రశాంత్ నీల్ ఇఎంతటి రక్తపాతం సృష్టిస్తాడో తెలియాలంటే ఇంకొన్నాలు వేచి చూడాలి. ఇక ప్రభాస్ ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ చేయనున్న సంగతి తెలిసిందే. పవర్ ఫుల్ పోలీసు కథాంశంతో ముస్తాబు కానున్న ఈ చిత్రం కూడా యానిమల్ తరహాలోనే వైల్డ్ యాక్షన్‌తో నిండి ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా ఈ ఏడాది ద్వితీయార్థంలో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.

దసరా సినిమాతో తనలోని వైల్డ్ యాక్షన్ కోణాన్ని సినీ ప్రియులకు రుచి చూపించారు. కథానాయకుడు నాని, ఇప్పుడా యన ఇంతకు మించిన హింసాత్మక యాక్షన్ చిత్రాన్ని హిట్ ది థర్డ్‌కేస్ రూపంలో ప్రేక్షకులకు చూపించేందుకు సిద్ధమవుతున్నారు. విజయవంతమైన హిట్ ఫ్రాంచైజీలో భాగంగా శైలేశ్ కొలను తెరకెక్కించిన ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లరిది. నాని ఇందులో అర్జున్ సర్కార్ అనే శక్తివంతమైన పోలీస్ పాత్రలో మునుపెన్నడూ చూడని రీతిలో కనిపించనున్నారు. దీంట్లో ఆయన శత్రువుల్ని వేటాడే తీరు, ఈ క్రమంలో సృష్టించే హింస, రక్తపాతం ఏ స్థాయిలో ఉండనున్నాయో ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్లతో అందరికీ అందరికీ అర్థమైంది. ఇందుకు తగ్గట్టుగానే సెన్సార్ బోర్డ్ దీనికి ఏ సర్టిఫికెట్ అందించిన సంగతి తెలిసిందే. చిత్ర బృందం కూడా పిల్లలు, సున్నిత మనస్కుల్ని ఈ సినిమాకి దూరంగా ఉండాలనికో రుతోంది. మరి ఈ చిత్రంలో నానిచేసే హింసాకాండ ఇంకే స్థాయిలో ఉండనుందో తెలియాలంటే కొన్ని రోజులు వేచిచూడక తప్పదు. ఈ సినిమా తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కలయికలో ది ప్యారడైజ్ అనే ఓ భారీ పీరియాడిక్ డ్రామా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ఇది కూడా దసరాకు మించిన వైల్డ్ యాక్షన్‌తోనే సినీ ప్రియుల్ని అలరించనున్నట్లు సమాచారం.

## ఆహారంతో ఆరోగ్యం

# ఒత్తిడిని తగ్గించే సబ్జా



ఎండాకాలం వచ్చేసింది. చల్లని నీటిలో సబ్జా గింజలు వేసుకుని తాగేందుకు చాలా మంది ఇష్టపడుతుంటారు. వీటిని నీటిలో నానబెట్టి తినడం వల్ల బరువు తగ్గే వీలుంటుంది. శరీరానికి చలువ కూడా చేస్తుంది. సబ్జా గింజలను తీపి తులసి గింజలు అనిక కూడా అంటారు. ఇవి శరీరాన్ని చల్లబరుస్తాయి. అందుకే ఎండాకాలంలో వీటిని ఎక్కువగా తీసుకుంటు ఉంటారు. వీటిని తీసుకోవడం వలన ఎసిడిటీ, జుట్టు రాలడం, జీర్ణ సమస్యలు తగ్గుతాయి. ఇవి శరీరాన్ని డిటాక్స్‌పై చేస్తాయి. సబ్జాగింజలు నలుపు రంగులో ఉండి గుండ్రంగా ఉంటాయి. ఈ గింజలు నీటిలో వేయగానే ఉబ్బడం ప్రారంభిస్తాం. సబ్జా గింజలు నీటిలో ఒక గంటపాటు ఉంచి తీసుకోవచ్చు, కావాలంటే స్మూతీలు, షేక్స్‌లో కూడా చేర్చుకోవచ్చు. సబ్జాగింజలను నిమ్మరసం వంటి పానీయాలలో తీసుకోవడం వల్ల వాటి రుచికూడా పెరగడంతోపాటు చలువ చేస్తుంది. సబ్జా గింజలను నానబెట్టకుండా అసలు తీసుకోకూడదు. అలా తింటే ప్రమాదం. సబ్జా విత్తనాల్లో విటమిన్ ఎ,ఇ మెండుగా ఉంటాయి. ఒమేగా... 3 ఫ్యాటీ ఆమ్లాలు కూడా. ఈ విత్తనాలు యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఈ విత్తనాలు జీవక్రియలను మెరుగుపరుస్తాయి. ఇవి బరువుతోపాటు రక్తపోటును నియంత్రిస్తాయి. సబ్జాలోని ఫైబర్ మలబద్ధకం సమస్యను నివారించడంతోపాటు కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. కడుపులో మంటను తగ్గిస్తాయి. జలుబు, దగ్గులను తగ్గించడంలో ముందుంటాయి. ఒత్తిడి, ఆందోళనలను నియంత్రించి గుండెజబ్బులురాకుండా చూస్తాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. ఈవిత్తనాలను నిమ్మరసం, పండ్లరసాలు, ఫ్రూట్ సలాడ్లు, మజ్జిగ, మిల్క్ షేక్స్‌లో కలిపి తీసుకుంటారు. వీటినితాగడం వల్ల శరీరానికి చలువ చేస్తుంది.రాత్రంత నానబెట్టి ఉదయాన్నే గోరు వెచ్చని నీటిలోకలిపి తీసుకుంటే తక్షణ శక్తిలభిస్తుంది. రోజంతా చురుగ్గా ఉంటారు. శారీరక శ్రమ చేసేవారు క్రీడాకారులు వీటిని తమ ఆహారంలో చేర్చుకుంటే చాలా మంచిది. ఈ గింజలను నీళ్ళలో నానబెట్టిన తర్వాతే తీసుకోవాలి. తలనొప్పిగా అనిపించినప్పుడు ఈ నీళ్ళను తాగితే ఉపశమనం ఉంటుంది. ఈ గింజల్లో యాంటీ వైరల్, యాంటీఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మెండుగా ఉంటాయి.

అత్యాధునిక వసతులతో స్వాగతం పలుకుతుంది

NV Ads Venkateswarao's
గ్రాండ్ అదితి
AC ROOMS & BANQUETS

24 గంటలు లిఫ్ట్ ◆ బొటెక్ ఫంక్షన్‌హాల్స్ ◆
ఎగ్జిబిషన్ సేల్స్ హాల్ ◆ హాట్‌వాటర్ సౌకర్యం ◆
విశాలమైన ఎసి రూమ్స్ ◆

కె.జె.ఆర్. టవర్స్,
అష్టలక్ష్మిగుడి ఎదురు వీధి, కొత్తపేట, తెనాలి

Phones : 08644–222125, 222126, 83338 85226

